# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 18, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16


సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అన్నివర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. పేదల అభ్యున్నతి, సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని పథకాలను ఇప్పటికే అమలు చేస్తుండగా, వాటిని విస్తృత పరచడంతోపాటు వారికి అండగా నిలిచేలా మ్యానిఫెస్టోను రూపొందించారని సంబురపడుతున్నారు. అర్హులైన మహిళలకు రూ.3వేల భృతి, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ వైద్య మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ. 15లక్షలకు పెంచుతామనడం ఆకట్టుకుంటున్నాయి. తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ, రూ.5లక్షల బీమా, ఆసరా పింఛన్ మొత్తం, రైతుబంధు కింద పంట పెట్టుబడి సాయం పెంచుతుండడాన్ని స్వాగతిస్తున్నారు.

- వరంగల్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ వరంగల్ (నమస్తే తెలంగాణ)




# పేదల మ్యానిఫెస్టో

## బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికపై అన్ని వర్గాల హర్షం

- నిరుపేదల సంక్షేమానికి పెద్ద పీట
- అండగా నిలుస్తాయంటూ సంతృప్తి
- అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా సీఎం కేసీఆర్ ప్రకటన
- ఆకట్టుకుంటున్న బీమా, మహిళలకు భృతి
- ఆసరా పింఛన్ల మొత్తం, రైతుబంధు సాయం పెంపు
- రూ.400కే వంట గ్యాస్, ఇతర పథకాలపై ఆనందం

2, 12

### మాట తప్పే ముఖ్యమంత్రి కాదు

హనుమకొండ సబర్బన్ : నాకు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఏటా పంటలు వేసే సమయంలో దుక్కి దున్నడానికి, ఎరువులకు, విత్తనాలకు, నాట్లు వేయడానికి పెట్టుబడులకు ఇబ్బంది ఉండేది. సావుకార్ల దగ్గర అప్పులు తెచ్చి పంటలు వేసేది. కేసీఆర్ సారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతుబంధు కింద మొదట్లో ఎకరానికి రూ.8వేల చొప్పున రూ.20వేలు వచ్చినవి. ఆ తర్వాత ఎకరానికి రూ.10వేల చొప్పున రూ.25వేలు బ్యాంకు ఖాతాలో పడుతున్నాయి. రైతుల గురించి ఆలోచించే ఏకైక సీఎం కేసీఆర్. రైతుబంధు పైసలు ఎకరాకు రూ.16వేల వరకు తీసుకుపోతా అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం సంతోషంగా ఉంది. దీని వల్ల నాకు ఎకరానికి ఏటా రూ.40వేలు వస్తాయి. నాకు పెట్టుబడి ఖర్చు దాదాపు రైతుబంధుతోటే సరిపోతది. రైతులందరూ కూడా ఆలోచించి మన గురించి పని చేసెటోళ్లను ఆశీర్వదించాలె. సీఎం కేసీఆర్ మాట ఇచ్చిండంటే తప్పెటోడు కాదు.



- సంగ చెందు, రైతు, దామెర, ఎల్కతుర్తి మండలం




# కాంగ్రెస్‌లో టీడీపీ దుకాణం

IV

- హస్తం పార్టీ సీనియర్లు పక్కకు
- ఒక్కొక్కరిని పక్కనబెడుతున్న పొరుగు నాయకత్వం
- ఎక్కువ స్థానాల్లో టీడీపీ మాజీలకే టిక్కెట్
- భగ్గుమంటున్న కాంగ్రెస్ నేతలు, శ్రేణులు

'ముందొచ్చిన చెవులను వెనుకొచ్చిన కొమ్ములు వెక్కిరించిన చందం'గా తయారైంది ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ దుస్థితి. దశాబ్దాలుగా 'హస్తా'న్ని పట్టుకొని ఉన్నవారిని కాదని, నిన్నమొన్న వచ్చిన టీడీపీ మాజీ నేతలకు పెద్దపీట వేయడం కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తున్నది. టీడీపీ నుంచి వచ్చిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని సెగ్మెంట్లలో టీడీపీ నుంచి హస్తం పార్టీలో చేరినవారికే టికెట్లు ఇచ్చే కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. 'పాత దోస్తులు' లేనిచోట కొత్తవారికి అవకాశం ఇస్తున్నారని, సీనియర్లను పక్కనబెట్టి మొత్తంగా కాంగ్రెస్ పార్టీలోనే టీడీపీ దుకాణం పెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

- వరంగల్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



12వ డివిజన్ బీజేపీ యూత్ నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా

- నాకు మద్దతునిచ్చే వారిని కాపాడుకుంటా
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్ఎస్‌లో 37, 12 డివిజన్ల యూత్ సభ్యుల చేరిక
- ఎమ్మెల్యే పనితీరుకు ఆకర్షితులైనట్లు వెల్లడి

3

## వాహన తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

- నిబంధనలు అతిక్రమిస్తే వెహికిల్స్‌ను సీజ్ చేయాలి
- ఎన్నికల విధులు సమర్థంగా నిర్వర్తించాలి
- చెక్‌పోస్టుల వద్ద రిజిస్టర్లు మెయింటెన్ చేయాలి
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

3



వర్ధన్నపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్

## మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

- వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ఇప్పటికే రూ.2,700 కోట్లతో అభివృద్ధి
- ప్రతి గడపకు అందిన సంక్షేమ పథకాలు
- విపక్షాల మాటలను నమ్మొద్దు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్

3

## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

- సీఎం కేసీఆర్ ముందుచూపు ఉన్న నాయకుడు
- పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలు బేజార్
- కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

3లో



నర్సంపేటలోని 16వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది